Veemana Grandhalayam

శ్రీ

గయోపాఖ్యానము—హరికథ.

శ్రీయుత

నందివాడ జగన్నాధ కవిగారిచే

రచింపబడినది.

శ్రీరామకృష్ణా బుక్కుడిపో. పబ్లిషర్సు, ఏలూరు

పబ్లిషర్సు:

కాయల కన్నయ్యనాయుడు & సన్సు,

ప్రొప్రైటర్సు,

రామకృష్ణా బుక్కు డిపో,

ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా.

మొదటికూర్పు 1000 ప్రతులు.


ఏలూరు, శ్రీసీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు


మా. రాఘవాచార్యులవారిచె ముద్రింపబడినది.

 1927. [వెల 0—8—0.

B








శ్రీరస్తు.

శ్రీ రాధాగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః.

గయోపాఖ్యానము—హరికథ.



శ్రీశా! సర్వజగంబులం గరుణతో ♦ సృష్టించియో సర్వలో
కేశా! ప్రాణులఁ దోలుబొమ్మలటు లీ ♦ వివిశ్వమునఁ బెంపెరం
దాశాధిశులు మేలటంచుఁ బొగడన్ ♦ హా! యాటలాడించెగా
నీశక్తిం దలపోయ నేర్తు నెటుల ♦ న్నిక్కంబు నోకృష్ణుడిన్. 1

గీ. ప్రకటవిద్యానికర విశా ♦ రదుఁడఁగాను
మూఢచిత్తుండనా నేర్పు ♦ మెచ్చనిపుడు
చెప్పఁబూనినకృతికిని ♦ శ్రీనివాస!
ధవునిఁగా సేతుసైపు నా ♦ తప్పులెల్ల. 2

కేదారగౌళ—మిశ్ర. 1

ప॥ వినతిసేతునిన్ను । విశ్వేశ్వరా! । నన్ను వేగఁబ్రోవర!
విష్ణు! । పీతాంబరా! ॥వి॥

అ॥ వనరుహనేత్ర! పా, వనతరచారిత్ర!
వనదాభగాత్ర! పా, పవనపీతిపాత్ర! ॥వి॥

చ॥ అనఘరూపా! । యాశ్రితావన!
మనితకౌస్తుభ, మణికలాపా!

గయోపాఖ్యానము.

దినమణిపరియుత ప్రదీప ! సు ।
ధీజనార్చిత ! చిత్స్వరూపా ! ॥వి॥

చరణము.

ఖరనరకాసుర, గర్వప్రహారా !
ధృతవిశ్వాకారా ! దురితవిదూరా !
భృతమందర ! కోటిభావజసుందర !
కరుణారసనిధీ, కరా ! నిర్వికారా ! ॥

మ॥ గిరివిరోధివి, శరణాభూసహా !
హారణ ! సురనుత, చరణా ! కంసహా !
సరసభాషణ ! సమరభీషణ !
నరసఖ ! జగ, న్నాథపోషణ ! ॥వి॥

శ్రీరాగము — త్రిపుట. 2

పల్లవి॥ కరుణఁజూడరవిష్ణునాయక ।
కన్నడనాపైనిసేయక॥ క॥

అ॥ నిరతమునీ, చరణములనెద ।
నిల్పిసద్భక్తిని భజించెద॥ క॥

చ॥ పొరపాటులు లేవేసమునుము ।
ముగించుసేయుమిక నాగ్రహము ।
సరసజ్ఞులు మూర్ఖులుమెచ్చఁగ ।
గర్వంబై యింపుగరోఫిల్లఁగ॥ క॥

చరణము.

చిలువజందెముఁ గలుగువేలుప ।
చేతులివె జోడించి నీకృప ।
గలుగనిన్ను భజింతుఁ దప్పులఁ ।
గడకుఁద్రోలి మొసంగుమొప్పుల ॥

మి॥ నెలుకపైని నెక్కెడుదేవర ।
యేలుకమానినన్నికఁ బ్రోవర ।
సలలితనిగమౌఘవిశారద ।
జగన్నాథదాసార్చితమృదుపద ! ॥క॥

దేశీయతోడి—రూపకము. 3

ప॥ వరములీగదమ్మ ! । హంస ।
వాహనునిముద్దుగుమ్మ ! ॥వ॥

అ॥ శరణంటిఁగదమ్మా । నీ ।
సరియెవ్వరుఁగారమ్మా ! ॥వ॥

మి॥ నిరతమునినుమదినమ్మితి ।
నీకుజోహారుల్గొనర్చితిఁ ।
బరఁగనిన్ను నుతిఁజేసితి ।
బ్రీతిమాలితి, సరస్వతీ ! ॥వ॥

చరణము.

చిన్నపెద్దలుండుసభల ।
భీతిలేకఁ దగుపల్కులఁ ।
దిన్నఁగఁబలుకంగనిన్ను ।
దీవించుముతల్లి ! నిన్నుఁ ॥
గ్రొన్ననవేడెదువారిసిఁ । గమపౌఖ్యములఁబరుపఁదని ।
సన్నుతించితిని మొఱవిని । జగన్నాథదాసాపని॥ వ॥

క. అనియిష్టదైవముల భ
క్తినివినుతులొనర్చి యొక్క ♦ కృతిసేయుఁగ నా
మనమునఁ దలంచి యేకథ
నొనరింతునటంచుఁ జాల ♦ నూహించునెడన్. 3

గీ. నరహరి కథామృతాస్వాద ♦ నప్రవీణుఁ
డతమృదుమధురగాన వి ♦ ద్యాచణుండు
ననఘమతి భోగరాజాన్వ ♦ యాబ్ధి విధుఁడు
నాప్రియుఁడగు వేంకటరామ ♦ యార్యప్రధాను; 4

గీ. ఒకదినంబున నాకడ ♦ కుల్లమలర
వచ్చినను గుశలప్రశ్న ♦ మెచ్చొనర్చి
తనదు కుశలంబుఁదెల్పి సద ♦ తనముమీఱఁ
బలికె నాతోడ నిటు మృదు ♦ వాక్యసరణి. 5

సీ. చంద్రహాసునికథ ♦ సత్యవతీ చరి
త్రము నలోపాఖ్యాన ♦ మమరు చిత్ర
కేతుచరిత్రంబుఁ ♦ బ్రీతిగా వామన
చారిత్రమును హరి ♦ శ్చంద్రచరిత
మొనరుసానందుక ♦ థనుఁగాళియాహిమ
ర్దనకథం బ్రద్యుమ్న ♦ భవ్యచరిత
రంగుమీఱు కపోత ♦ లింగనిశతకంబు
భైష్మకీదేవి న ♦ త్పరిణయంబు

గీ. నందనందనశతకం బొ ♦ నర్చితీవు
నందివాడ జగన్నాథ ♦ నామసుకవి
వర్య! గయచరితంబునీ ♦ వార్యులలరఁ
గృతిరచింపుము మఱిచితి ♦ వేయటంచు; 6

తే. గీ. నన్నుఁ బ్రేరేపనచ్చెలి ♦ మిన్నపలుకు
లన్నివిని గయోపాఖ్యాన ♦ మమరఁ జేసి
నాడ నిచ్చటిసభికులు ♦ నేడు మోద
మంద వినుపింతు నాగయు ♦ నమలచరిత. 7

శంకరాభరణము—త్రిశ్ర. 4

ప॥ శ్రద్ధగవినుఁడీ ! । సత్కథ॥ శ్ర॥

అ॥ బుద్ధిమంతులైనిలకడఁ । బొందిమీావీనులవిందుగ॥ శ్ర॥

చరణములు.

1. ఆర్తరక్షుఁడైన వారి । జాక్షుండు కాళిందిఁ జేరి ।
మార్తాండున కర్ఘ్యంబును । మంచివేళ నిడుచుండెను॥ శ్ర॥
2. అట్టివేళ గయుఁడంబర । మందుఁబోవుచుండి రిపులఁ ।
గొట్టెడు కృష్ణుని దోయిటఁ । గొబ్బున నుమిసెను నంతట॥ శ్ర॥
3. తమ్మికంటి యాగయుని । తలఁ దునిమెదనని నని శ్రీ ।
ఘుమ్ముమ్మనఁదెలిపెను గయునకు । గగనవాణి వినెనతండు॥ శ్ర॥
4. ఇందుధరబ్రహ్మలకడ । కేఘ్బచు గయుఁడేగి. వేఁడ ।
మందరధరుఁ గెలువలేము । మాధవునే వేఁడుమనిరి॥ శ్ర॥
5. నారదముని బోధచేత । వారకగయుఁ డర్జునుదరిఁ ।
జేరిప్రోవుమన్నను దయఁ । జేరి యభయ దానమొసఁగె॥ శ్ర॥
6. ఈయుదంతమాహరివిని । రాయబారమంపిన నరుఁ ।
డీయెడ గయువిడువనన్న । నిద్దఱికిని యుద్ధమయ్యె॥ శ్ర॥
7. అందున సమున్లైరియటకు । హరుఁడువచ్చి దురముమాన్పి
పొందుగ నాగయునిఁగాచి । పోయెనిట్టిచారిత్రము॥ శ్ర॥

వ. అయ్యది యెట్లంటేని;

శా. శ్రీమచ్ఛాంతగుణ ప్రధానయుగుధా ♦ త్రీదేవి పాపంబుఁ జా
లామోవన్ శ్రీమఁజెంది ద్వాపరమునన్ ♦ లక్ష్మీశు వేడంగ నీ
భూమిన్భారముఁ దీర్పఁ గృష్ణుఁడనఁగాఁ ♦ బుట్టెన్భువిన్ దేవకీ
భామారత్నము గర్భమందు హరి యా ♦ ద్వారావతిం

చ. నుతగుణమైనధాత్రి మొల ♦ నూలన నొప్ప సముద్రముందు వి
శ్రుత సుమనోహరంబగుచు ♦ శోభిలు ద్వారక యల్లుఁడైన శ్రీ
పతికి హితంబుగా జలధి ♦ భాసిలు గర్భముతోని రత్న[illegible]ం
తతులనుఁ గట్టి యిచ్చెననఁ ♦ దద్దయు నొప్పును వప్రపంక్తి యెప్డు. 9

తోడీ—త్రిశ్ర. 5

ప॥ ద్వారకా పురంబు । శృం । గారమాబుురంబు ॥ ద్వా॥
అ॥ శౌరికి నిలయుఁబు । సిరి । చానకాలయంబు॥ ద్వా॥
మి॥ మేరువుఁబోలిన మేడలు । మేలిమి ప్రిహారి గోపలు ।
చారుతరంబగు నీడలు । చల్లని గాద్పుల జాడలు॥ ద్వా॥

చరణములు.

కోటిసంఖ్య గుళ్ళు, మణి । కోట్లు పండు మళ్ళు ।
తేటమంచినీళ్ళు । పెద్దపేటలందుఁ బళ్ళు ॥
మి॥ సీటుఁగుల్కు చావళ్ళు । మాటంగాడు దేవళ్ళు ।
కూటకంపు లోగిళ్లు । నాటపాట సందళ్ళు॥ ద్వా॥

వీణామీటు సొంపులు । కం । ఖాణఁపు సకిలింపులు ।
ఘ్రాణమలరు కంపులు । మ । ద్దళముల వాయింపులు॥
మి॥ జాణల సంభాషింపులు । నాణెంబుల మోగింపులు ।
వాణిజ్యపుఁ దవణింపులు । వాడవాడలను గుంపులు॥ ద్వా॥

కథాప్రారంభము.

మ. ఒకనాఁ డా వసుదేవనందనుఁడు తా ♦ నొప్పారఁగా ద్వారకం
బ్రకటంబైన పసిండిమేడపయిఁ బు ♦ ష్పచ్ఛన్న తల్పం బునం
దకలంకస్థితి రుక్మిణీ రమణితో ♦ నానందముం జెందె నే
పకడ న్వందులు మాగధుల్నిదురఁ దె ♦ ల్పంగ్ల మేల్కొనియె. 10

మంజరి.

1. మేల్కాని యినుఁడుదయించకమున్నే । మేలగు యమునా హ్రద
తీర్థమున్ | సిరి |
గుల్కు మోములరఁ జేరి స్నానవిధినిఁ । గుఱ్ఱింకి ధ్యానమున్ గాంచుచున్ ||
2. కనుఁగొని యర్ఘ్యంబినునకిచ్చు వే । కను మణిపుర నాథుండు మణిమం
తుని తనుజాతుండైన గయుండను । ఘనగంధర్వుఁ డతఁడు ॥

చ. రహిఁ నజుచే ననేకము వ ♦ రంబుల నందెను భూతదా ఘన
గ్రహమున నస్త్రముల్ గొని యొఁ ♦ గాంచె దివిజసంఘంబుల చేతఁ గొన్నముల్
మహిమఁజిరత్న రత్నఁపు వి ♦ మానమున స్విహరించుచుఁ శుభా
వహమయిపొల్పుమీఱు మణి ♦ పట్టణమేలు గయాఖ్యుఁ
డొప్పుఁగన్. 11

మంజరులు.

3. అతఁడొక దినమున నంబరమున ది । వ్యవిమానంబునఁ జనుచున్
గతిచేనుమియ్యఁగ నది హరిదోయిటఁ|గదిసె హాయి హరి గనుచున్
4. పడిన యుమ్మినటఁ బరిహరించి కో। పమునఁ గాంచి కనుఁగొనలన్
బొడగానక నబ్బురమందు హరికి । జడ దేవతెలిసె నంతన్.

నాటకురంజి—రూపకము. 6

ప॥ వినుమో వనజోదర ! నా ।
మనవిని నిస్సంశయమున॥ వి॥

అ॥ దనుజధ్వంసక ! నీకె । గ్గానరించిన యామర్మ !
ర్తనుఁ దెల్పెదఁ । దథ్యంబుగ॥ వి॥

చరణము.

మణి ! నిషధాద్రిశిఖరమున । మణిపురమున కధిపుఁడైన ।
మణిమంతుని సుతుఁడు గయుఁడు । మణిగంధర్వుల నాతఁడు।

మ॥ దణిమై యజునివరంబుల । ధనిమై పురుహూతాదులఁ ।
దృణముగఁగను నిట్లవమతి । నీకొనర్చెఁ కడుదుర్మతి॥ వి॥

వ. అని పలుకుచున్న జలదేవత పలుకులు విని శ్రీకృష్ణుండు కడునలిగి బలభద్రసాత్యకుల కిట్లనియె. 2

చ. జలనిధిలో మునింగిన ర ♦ సాతలమందునఁ దూఁగిన న్మహా
బిలమునఁ జెంగిన న్మదన ♦ భేదిమఱుంగున వంగిన న్దిశా
శలులనుఁ జెనంగినన్గయుని ♦ శూన్యమొనర్చెదఁ జక్రధారనో
త్రిలినటు సేయకుండినను ♦ దేవకికిం దనయుండఁగానిలన్. 12

మంజరులు.

5. అనివచించి శ్రీకృష్ణుడు స్నానం । బాచరించి తిలకంబు । మొగ।
మునవిడి ధౌతపటములుఁ గట్టి రవి । కి నిడుచుండె నర్ఘ్యంబు॥
6. కరుహాలోచనుని ప్రతిజ్ఞ నెఱుఁగక । గయుఁడేటు లేగుచునుండన్
బసవడి నాకాశవాణి యిట్టులఁ । బలికె గయుఁడు వినుచుండన్.

హిం-తోడి— త్రిశ్ర. 7

ప॥ గయుఁడా ! నావాక్యమ్ముఁ । గడువినిపొమ్ము॥ గ॥
అ॥ రయమున నీప్రాణమ్ము । రక్షించుకొమ్ము॥ గ॥
ఉ॥ నయగుణ గణసాంద్రా ! ।గం। ధర్మవంశచంద్రా ! ॥గ॥

చరణము.

ఇనునకర్ఘ్య మో కేశవుఁ । డిచ్చుచుండఁగాఁ ।
దోసకున నీయుమ్మి యతని । దోయిటఁ బడఁగాఁ ।
గనియుతండు చాలా । కినిసి నిన్నోఁ బేలా ।
తునిమెదనని నమోఘమా । తనినుడి వేమేలా ?
చని బ్రహ్మనువేడు ! కానుమీవిక నేఁడు॥ గ॥

వ. అనినవిని యగ్గయుండు మిగుల సంతాపంబున నడలుచు సత్యలోకంబున కరిగి బ్రహ్మను దర్శించి యమ్మహాత్ముని పాదపద్మంబులకుం బ్రణమిల్లి, సరస్వతీశ్వరా! శరణు, శరణు, శరణు. 3

గీ. యమునలోఁ గృష్ణుఁ డీతన కు ◆ గ్రమమున మునుఁగ
సంగిని విమానమున నేని ◆ సంగమమున
వచ్చు చుమినితి నగ్రహాయము ◆ నరిగి కృష్ణు
నంజలింబడె నన్నుఁ జుర్వింతు ◆ నని సౌరి. 13

గీ. పంకజాసన! పాపము ◆ త్యాగమునలనె
నాలుబత్తలు శోకాగ్ని ◆ గూలబడెను
నట్లుగాఁ బండ నన్నేలు ◆ మనుచు కినుక
వాఙ్మనః పంకజ మిళింద! ◆ స్వర్ణశుంప! 14

వ. ఇట్లు మొఱవెట్టిన గయునకుం బద్మాసనుఁ డిట్లనె. 4

మంజరులు,

7. వేద ... ల నుద్ధరించెఁ గొండను | వీపునఁ దాల్చెనుఁ బుడమిని
దాఁచాల్చెనుఁ బ్రహ్లాదునేలె బలి ◆ దండనఁ జేసెను నరకా
8. వసుధేశుల రూపుమాపె రావణు ◆ వధించె కృష్ణుఁ డనఁగ నే!
వసుధ న్యాదవుఁడయ్యె ఘోరాభ్రరము ◆ మాపక కృష్ణ కీర్తించితే!

క. ఆన్నహరి ప్రోతినఁబూనెను
వానికి జన్మించి నట్టి ◆ వాడ నెటుల ని
న్నేను భరింతును? బ్రోచిన
మానిన శంకరుఁడె పామ్ము ◆ మణిపురనాథా! 15

వ. అనిన గయుండా వాక్యంబులువిని శోకించుచుఁ గైలాసంబు నకుంబోయి ఫాలాక్షుని వీక్షించి. 5

యదుకులకాంభోజి—రూపకము. 8

ప॥ గౌరీశ ! దయాసాగర! | కారుణ్యముతో నన్నేలరా!॥ గౌ॥

ఉ॥ ఈరేడు జగముల నేరు | లేరు మనుపఁజాలువారు |
శూరులునిను వినాగను | లేరని మొఱవెట్టినాను ॥

మి॥ మారుని దున్మినతేఁడా! | మేరుశిఖరి విల్కాఁడా ! |
శౌరికిఁదగు చెలికాఁడా! | సాకేశ్వరు సంగడీఁడా! ॥ గౌ॥

చరణము.

1. తనదోయిట నేనమిసితి | నని సత్యారమణీ పతి |
కినుకను దునుమాడెదనని | నను విధి సినుఁగనఁ గొనుమనె॥

మి॥ ననఘా ! యిట నాకభయము | నతిరయంబుగా నొసఁగుము |
సనయంబుగ జగన్నాథ | జగదా ! ప్రమథసనాథా!॥ గౌ॥

వ. అని వేడికొనిన విని యానలాక్షుండు తనమనంబున; 6

ఆ. వె. ఏమిసేతువిని? ♦ నేనెట్లురక్షింతు?
హరికి నాకు భేద ♦ మరయఁ గలదె?
యతఁడు నేనుఁబోర ♦ నడఁగు లోకమెల్ల
గయునినేలఁ బనిచెఁ ♦ గమలభవుఁడు ?.

వ. అని మనంబున విచారించి గరళకంఠుండు గయునకిట్లనియె. 7

క. నావచనము వినుమే నా
దేవుఁడు సములను ప్రతిజ్ఞఁ ♦ దీర్పఁగఁ దగ నే
నీవేగి శరణుఁ బొందుము
ప్రోవంగలఁ డతఁడెనిన్నుఁ ♦ బొమ్మిక గయుఁడా ! 16

మంజరులు.

9. అనిపురారి పలుకఁగా గయుఁడువిని | యతిదుఃఖితుఁడై వెడలి
చని యొకతావున నిల్చి మనములో | వనటఁబొందె నట్లడలి.

10. శంకరుఁడు పంకజభవుండునా | జంకఁ దీర్చలేరైరి
యింక నెవరివేఁడుకొందు నెచ్చోటి | కేగుదు? రక్షణఁగోరి.

11. పాతాళంబున కేగితినా? హరి | భక్తుఁడు బలిపట్టిచ్చుఁగా
భీతిని జలధినిఁ జొచ్చితినా? జ | మాతకతఁడు పట్టిచ్చుఁగా.

12. మిన్నున డాగితినా? భాస్కరు సం | దున్నహరి నను బట్టుఁగా
అన్నింటను నిండియుండు హరి న | న్నవస్యముం దలఁగొట్టుఁగా.

గీ. ఏనొనర్చిన తపములు ♦ సృష్టికర్త
వరము లీశ్వరుఁ డిచ్చిన ♦ వర శరాస్త్ర
శస్త్రములునుండి నా యువ ♦ సానమందుఁ
బనికిరావయ్యె నేనెంత ♦ పాపినో కద? 17

సీ. నాచావువార్తను ♦ నాతల్లివిని పుత్ర
శోకాగ్నిచే దీర్ఘ ♦ సుప్తిజెందు
నాపైన నా తండ్రి ♦ ననుఁ గూర్చియేడ్చి ప్రా
ణములను బంచ భూ ♦ తములఁ జేర్చు
నటుమీఁదననుఁ బెండ్లి ♦ యాడిన సతిమిన్న
పరమపదించుఁ గా ♦ మరుల విడిచి
యవ్వల ననుఁ బ్రదుటి ♦ యైనఁ బాయఁగలేని
సుతు లిందఱికి నేడ్చి ♦ మృతులగుదురు

గీ. అయ్యయో! యిట్లు నావంశ ♦ మంతరించు
బిందె డావుపాలను మూత్ర ♦ బిందువొందు

చెఱచి నట్టిస్వయంబంతఁ ◆ జెఱచెఁ దక్క
కటకటా! విధినెవ్వరుఁ ◆ గడువలేరు. 18

క. క్షమగిరుల, ఘానపుఁడిసిన
క్రమమున వసులందు జ్యోత్స్న ◆ కాంచనగర్భ
జ్ఞాము బూదిలో నిసిన చం
దమున నశ్వరిప ఘనీ! వృ ◆ థాయువ్యానమె! 19

వ. అని గయుండనేకవిధంబుల దుఃఖించు నవసరంబున 8

మంజరులు.

13. శరచ్చంద్రికోజ్వల్యాంగము సొంపుగ | హరినామంబు లనుచున్
బరమానందమున గయుఁడుండఁ | సురముని నటవగుచున్.

14. ఇటుల నిల్చినారదమునిని నాగఁడుఁ | కెలిమిని నమస్కరించెన్
జటిలవల్కలుండా గయుఁడు నీ | చందంబున వచియించెన్.

15. నీకెవ్వరివలన న్బాధ పొందితివి! | శోకము నుండె దేమిటికిన్?
సాకల్యంబుగఁ జెప్పుము వినుఁగనఁ | జాలువాడను నాముదికిన్!

16. అనవ్వయుఁడు విని మనంబున నైధై | ర్యమొక్కింత తెచ్చుకొని
ఘనుండైన నారదమునికిట్టులనెఁ | గద్గద స్వరంబునను.

సీ. నారదా! వినుమునీంద్ర! ◆ నాదు వృత్తాంతంబు
నతికృపతో గనుఁ ◆ డంబుజాక్ష
నలకనోపుర మేలు ◆ సత్ప గంధర్వేశుఁ
డను విఖ్యాతుఁగున ◆ కాంక్ష బుండ
నజుని సేవింప ది ◆ వ్య విమానమున నంబ
రమునఁ బోవుచుఁ గ్రింద ◆ నుమిసి నాడ
నాయుమిస్త్రీధామునలో ◆ నరుణున కర్ఘ్యంబు
నిచ్చు కేశవుని దో ◆ యిటనుఁ బడియె

గీ. నతఁడు ననుఁ జంపఁగఁ బ్రతిజ్ఞ ♦ నాచరించె
నది సభోవాణిచేవిని ♦ యదుజునిహరుని
వేడితిని బ్రోవలేమని ♦ విడిచిపెట్టె
రందుచేఁ గుందుచుంటినే ♦ నింక నొంటి. 20

వ. అనిన విని పీణాముని తనమనంబున; 9

గీ. పొరుగు పోరోగిరము తిండి ♦ పోతు నగుల
దురము లేమట్ల లోఁ బ ♦ స్తులనె యుంటఁ
బోగు సంసకు హారిక నేఁ ♦ బొసఁగఁ జేసి
కడుపు నిండించు కొందు నీ ♦ గయుని కతన. 21

వ. అని తలఁచి గయునితో ముని యిట్లనియె. 10

కల్యాణి—త్రిపుట.

ప॥ ఓగయుఁడ! విను నామ బోధను!
నోగుఁ దోలఁగును బాగుఁ గలుగున॥ ఓ॥

అ॥ భోగి బొదిసిఁ బడ్డ మహామతము !
లాగునను నీ [illegible] ॥ ఓ॥

చ॥ భోగమొసఁగ నెప్పుడొతగును!
నాగి [illegible] వ్రేఁగ [illegible] !
[illegible] !
[illegible] ! [illegible] ॥ ఓ॥

1. అ [illegible] !
న [illegible] !
నతుల [illegible] బదుదనును!
నతత మిడికొనియెను గరమునను॥

మి॥ నితరచింతలనుఁ బోనాడి। యతనిఁగూడి జాలివేడి।
బ్రతుకుమింక నీసరివాడీ। క్షితిని లేడటను నుతికోడి॥ ఓ॥

వ. అనుటయు గయుండు నారదున కిట్లనియె. 11

మంజరులు.

17. మునివర ! రుద్రుఁడు గావలేకఁ గృ। ష్ణుని పాలికిఁ బొమ్మనెను
ననుఁగావఁగ నాసునాశీర సూ। నునకు వశమె యియ్యెడను ?.

18. అనవిని నరనారాయణు లిద్దఱు। నర్జున కృష్ణులనంగన్
జనియించిరి ధరణీ భరము దుపఁగ। సఖులు సహబలు లసంగన్.

19. శ్రీకాంతుని ప్రతినకడ్డము నీవు। శీఘ్రమె పొమ్మనుచు నందు
నేకదంత జనకుడైనఁ జెనకును। నేను మానవి కడ కిప్పుడు

వ. అనినవిని నారదునకు గయుండిట్లనెను. 12

క. యతివర ! కృష్ణున కర్జునుఁ
డతిసఖుఁడంటివి సురారి ♦ కతని రిపునన్
బ్రమతమునఁ బట్టియుఁడె ? యే
గతినమ్ముదు నిదుపలుకుఁ ♦ గవ్వడియునికిన్ ?. 22

మంజరులు.

20. అనవిని గయునకు నారదుఁ డిట్లని। యెను బాపని నీ విని
మనుజునిఁగా నెంచఁబోకు మార్తండ। మానవ విక్రమ ఘనుని.

21. గాండీవముఁబూని పోరి సిగ్గెనఁ। గవ్వడితో నెవ్వఁడైన
దండిగ జయింపనోపఁడు విడుమా। నీ ప్రతిజ్ఞ నిక నీవన్.

చ. బలిమిసుభద్ర దెచ్చె బలు ♦ భద్రముని శ్రితవీర కోటులం
గెలిచి, పురారి నోర్చి కొ ♦ న్నెసఁగ పాశుపతాస్త్ర రాజమున్
జ్వాలనునకిచ్చె ఖాండవము ♦ వంచెనుఁ జతృర్ధ ఖ్యాతుల కే
యుల గరువంబడంచెనరుఁ ♦ డో గయుఁడా!నరవరాతుని భువిన్?23

ఆ. భీతివలదుపొమ్ము ♦ బీభత్సుపాలికి
నభయమిచ్చి యేలు ♦ నతఁడు నిన్ను
శౌరికప్పగించఁ ♦ దారుణ ఘోరంపు
నాదు వాక్యములను ♦ నమ్మిపొమ్ము. 24

గీ. నీవు విజయుని కడకేగి ♦ నీకుఁగృష్ణు
వలన భయమొదవె నటంచు ♦ వడిఁగవుంగు
తెలియసేయక శరణని ♦ కొలిచి యాతఁ
డభయమిచ్చినఁ దెలుపు వృ ♦ త్తాంతమంత. 25

వ. అనిచెప్పి నారదుండు యథేచ్ఛం జనియె అంతట నగ్గయుం డధిక ధైర్యయుక్తుండై యర్జునుండు రక్షింపఁగలఁడను నిశ్చయంబున ద్వైతవనంబునకుం బోయె. అవ్వనంబునం గలకలం బాఱుచుం జలరేఁగు చిలుకల వాఁడిగల ముక్కుపోటులచేఁ [illegible] పీయూషంబునకు వియ్యంబులగు తియ్యమామిడి పండ్లం జాలువాఱు రసంబు వెల్లువల క్రేవల సూర్యకిరణంబుల వేడిమిచే నలసిన మగువ మల్లెపూరసంబు మధుపముల చుట్టుం జిఱజిఱందిరుగు గండుతుమ్మెదల రొదల కెదలం బెదరుచు గీపెట్టు నేనుంగులపై కెగిరి తనువాఁడిగోళ్ళచే వాని కుంభస్థలంబులం జీల్చి మెదడుల భక్షించు సింగంబుల మేనిచాయం బరఁ దెల్లనై జల్లున నేలరాలు తత్కరికుంభగతంబులగు ముత్తియంబులంగని పాముగ్రుడ్లని భ్రమతోఁ దమ వాఁడిముక్కులం బొడిచి, యవి యట్లుగామిఁ గన్నం బలువగలచే వగచి, [illegible] ముద్దులొలసంగి, తక్కిన పని రొండంబడక విటకాని [illegible] దొమ్మి గడసరి పడుటెన్నిడచి పోలేక [illegible] బున నిష్ఫల మనోరథంబులతోఁ దిరుగులాడు నెమిళ్ళ, [illegible] లకఱచి, బుస్సు బుస్సనుచు వడి వడింబాఱి [illegible] జొచ్చు నాగుబాముల పడగలపైఁ దమకాళ్ళచేఁ దన్నుచుఁ [illegible] లాడు గోరువంక పిట్టలం బట్టుటకై యచ్చటచ్చట [illegible]

నటునిటుం దిరుగు నెలుఁగువారలం గని కీచు కీచని శబ్దించుచుఁ దమ పిల్లల పొమ్ముల నదిమికొని గంతులు వేయుచు బిల బిలంబోయి వెలఁగచెట్ల కెగఁబ్రాకి కొమ్మలం దిరుగాడుచుఁ గఱకు గోళ్లంగిల్లి కోసిన కాయలం దమ యాఁడుకోఁతుల కందిచ్చి యెటం దమ రూపం బుల వలెనే వికారంబులగు చేష్టలచే వెక్కిరించు మగకోఁతుల నిడు పగు తోఁకలం దొంగపోటుగా నోటం గరచి [illegible] లాగుఁబావురుఁ బిల్లుల గూఁతలం జెవుల నాలకించుచు మూఁకలు పైకెత్తి పసిఁబట్టుటకు వాయువేగంబునం బరుగిడివచ్చు వేఁటకుక్కలం గని ఘుర్ఘురు ధ్వనులు సేయు నడవి పందులం దమ వాఁడికూపులం బడతేవి మేనులం జీల్చి మాంసమందచ్చు మృగలచేతులకుం దమచేతుల్లి జాచుచు ముసి ముసి నవ్వులు నవ్వుచు నందికొను బోయ సుందరజనుల యువఁగుల కును, ముక్కులకును, బలువగుసలకును, గ్రిందిపెదవులకును గ్రమం బుగా సమంబులగు మెట్టకెందామరలయు, సంపెంగలయు, ముల్ల మొగ్గలయు, మంకెనలయుఁ బూఁదేనెవాఁకల దరులం బంగారు చా యల రంగారుచు ఘూర్ణి తర్పణంబులుగా ఘుమఘుమం బరిమళించు పంచవర్ణంబుల చేమంతి పూఁదోటల నట్టనడుమఁ బొలుపలరు ముని పల్లెలతోఁ బెద్దపులకానంద కరంబులగు వేదనాదములతోఁడి నేతిధారల తోఁ బ్రజ్వరిల్లు హోమకుండాగ్నులనుండి గగనంబున కెగయు పొగల తీగలంగని [illegible]ంబులను భయంబునం దలఁకలాడు ధారాకాశా [illegible]ంబులను పరికించి పల్లెల రాజహంసల మేసిచా కులందెగడు స్వచ్ఛ యమునా [illegible] దుర్గుపు హంసలం గాంచి కెమ్ముం దనని దముల పరణ్ణా [illegible] సమర్థుండగు పార్థ [illegible] జతిజివదిచ్చి సం గొనుచు, గాండీవంబారా యిందఱినను స్వర్గ దన చాపమహా [illegible] శరీరంబు సిలమేఘంబుగను, శరపరంపర యును [illegible]ంబుగను ఘోరాస్త్ర రాష్ట్రి సమూహంబుం ద్రుంచెదనని తలఁకవడి మాటల ధర్మమార్గం బను సంశయంబు తనబుద్ధియను నేనుంగును ద్రిప్పివేయుచుఁ దామున

ర్చిన ప్రతిజ్ఞాదినంబు లెప్పుడుకడచు? నెప్పుడు వైరులం దుఱింతు? నెప్పుడు ధర్మరాజును భూరాజ్యంబున నభిషిక్తుం జేతు? నని యనేక భంగుల విచారించుచు నొంటిగా నొక తేగుజ్జు మూపినిడను ధనుర్బాణంబులు ధరించి, కిరీటి కూర్చుండియుండె నట్టియెడ; 13

మూరంవ—చతురశ్ర. 16

ప॥ గయుఁడుగనెఁ దన । కన్నులారఁగను ।
నయోన్నతుని నిం । ద్రినందనుని నా॥ గ॥

అ॥ భయమొక మూలకుఁ । బోఁవమనసునకుఁ ।
ప్రియము దృఢంబును । రయముగఁ బొడమను॥ గ॥

మి॥ దయామయుని స । త్యభాషణుని రణ ।
జయుని గాండీవ । శయునిఁ గుడాకేశయు ।
నయునుని సద్గుణ । చయుని శరధరా ।
న్వయ భూషుని దీ । నమానజ పోషుని॥ గ॥

చరణము.

నల్లమబ్బు జిగి । నగఁ జాలు గాత్రము ।
ఫుల్లజలజములఁ । గేలిన నేత్రము ।
లల్లశంఖ సము । న్నత కంధరము ।
మెల్లని నడకలు । [illegible]రము ॥

మి॥ పల్లెనొగ్గ వరుసఁ బల్లవ్వరుస ।
వెల్లడించు నగుమొగము నిండు జా ।
బిల్లి నల్లిదము సేయఁ జాలితో ।
భిల్లువాని నల్లగొల్ల పుత్రుని॥ గ॥

గీ. పెన్నిధిం గన్నులం గన్న ♦ బీదవాని
కరణిఁ బురుహూత పుత్రుని ♦ గయుఁడు చూచి

నరుఁడు నన్నుఁ బ్రోవఁ గలఁడని ♦ నమ్మవచ్చుఁ
గాని, నరుఁడొనో? కాఁడొ? యీ ♦ గండఁ డకట! 26

చ. హరుఁడితఁడైనచో భుజగ ♦ హారములుండవె? యిందిరా మనో
హరుఁడితఁడైనచో ఖగకు ♦ లాధిప వాహనముండదే? రతీ
శ్వరుఁ డితఁడైనచోఁ గుసుమ ♦ చాపమునుండదె? [illegible] శచీమనో
హరుఁ [illegible] గన్నులు స ♦ హస్రియునుండవె? [illegible] డితఁడే! 27

వ. అని [illegible] భూ [illegible] కవతరించి, [illegible], సాష్టాంగ దండ [illegible] లాచరించి, [illegible] ! ముకు [illegible] ! [illegible] ! [illegible] ! [illegible] ! [illegible]. [illegible]. [illegible]. 14

చక్రవాక — త్రిశ్ర. 11

ప॥ దేవ [illegible] ! నన్నుఁ ! [illegible] యా॥ దే॥

అ॥ [illegible] ! [illegible] వమా! ॥ దే॥

చ॥ [illegible] ! [illegible] ! [illegible] !
[illegible] కావగ ! [illegible] ॥ దే॥

[illegible]

[illegible] ! [illegible] గన్నులుల [illegible] !
[illegible] ! [illegible] ! [illegible] చుహాగతి

చ॥ [illegible] ! [illegible] !
బన్నగ [illegible] నను ! [illegible] ! [illegible] దే॥

వ. [illegible] వాక్యంబులు [illegible] 15
[illegible],

క. [illegible] ♦ [illegible]
[illegible] నన్ను ♦ [illegible]

ఫాలాక్షునైననుఁ ♦ బాలుఁడో లెదశౌరి
నైనఁ దూలింపవఁ ♦ గానఁజెప్పు
మోయీ! యెవండవు? ♦ నియమాడనీపేరు

యయ్యెఁగద? నేటితో మము ♦ నతఁడు తలఁపఁ
డయ్యయొ ! ప్రాప్తించె దురవస్థ ♦ గయుని వలన. 29

వ. అని చింతించుచు గయునిం దనవెంట దోడ్కొని యున్న యగు ధర్మరాజు కడకేగి, నమస్కరించి దీనవదనుండై నిలిచియున్న ఫల్గునింగని యుధిష్ఠిరుండిట్లనియె. 16

మంజరులు.

24. అనుజా ! ఖిన్నుఁడవగుట కేమికత?। మమరేంద్రాదులు భయము
నెనయుదు రెప్పుడు నినుఁ గని యీతం। డెవ్వఁడొ తెల్పుము సమము?

25. అనిన నరుఁడు ధర్మజునకిట్టులనె । నన్నా ! యీతఁడు గయుఁడు
మననెచ్చెలియగు కృష్ణున కపకృతి । నొనరించెను సుమ్మితఁడు.

26. ఆయపకారం బేమిటన్న రవి । కర్ఘ్యమొసఁగు నచ్యుతుని
దోయిటనిష్ఠీవనము నెఱుంగక । సేయఁగ హరి పగఁబూని.

27. ఇతని జాపహరి ప్రతిజ్ఞ సేయుట । లెఱిఁగి బ్రహ్మరుద్రులును
నుతియించినఁ బ్రోవకున్న నారదు । నుడువులు వినిరి యముఁడును

28. నాకడకున్వచ్చి శరణుఁ జొచ్చెను । నన్ను వీనికభయంబు
వీఁకనిచ్చి భయమేమిటన్నఁ దె । ల్పెనుఁ దనవృత్తాంతంబు.

29. ఇదివిన్నప్పటినుండి మిత్రుఁడగు । కృష్ణునితో వైరంబు
నొదవెఁగదా ? యని తల్లడమందుచు । నుండెను నాహృదయంబు.

వ. అనిన విని యర్జునుతో ధర్మరాజిట్లనియె. 17

ఉ. తమ్ముఁడ ! నీమనమ్మున వ్య ♦ థాపరితాపము నందనేల ? దై
న్యమ్మునఁ బ్రోవుమన్న రిపు ♦ నైననుఁ బ్రోచుట క్షాత్రధర్మగా
నమ్మను నిన్నితండు యాదు ♦ నందను యుద్ధములోజయించి శీ
ఘ్రమ్మున వీనిప్రాణములు ♦ రక్షణసేయుము దీక్షితుండవై. 30

వ. అని పలికి శక్రతనయునితో ధర్మతనయుండు; 18

ఉ. తల్లియుఁ దండ్రియున్గురుఁడు ♦ దాతయు దైవము మేనబావయున్
వల్లభుఁడై సతంబు మన ♦ పక్షముఁ బాయక నేలు రుక్మిణీ
వల్లభు నారికైన గడు ♦ వారికిఁ బోరివఁగ ధర్మమయ్యె వా
గ్వల్లభుఁడైన నెల్లు గను ♦ వంగలఁడవ్విధనో సహోదరా! 31

వ. అనిన ధర్మజు పలుకులు విని, ధనంజయునకు భీముండిట్లనియె. 19

కన్నడ—త్రిపుట. 12

ప॥ తమ్ముఁడా! | వినుము | నిమ్ముగా | నామాట॥ త॥

అ॥ నమ్మించి గొంతుకఁ గోయుట | న్యాయమా ? యిది పౌరు
షేయమా ? ॥ త॥

మి॥ రమ్మటంచు నభయంబిచ్చి |
సమ్మతించి కౌఁగిటఁ గ్రుచ్చి |
జిమ్మికంటికీవు వెఱచియికఁ |
బొమ్మలందువా వీరా ? జెపుమా ! ॥ త॥

చరణము.

నందనందనుఁడన్న నీకు | డెందమున భయమేమో ? నాకు |
మందరధరుఁడన్న భయము | నెందులేదీ గదాయుధముఁ॥
బొందుగా నాకేలనంది | పురహరాదులఁ గూడివచ్చిన॥

మి॥ గొందలపాటొందకఁ గృష్ణునిఁ | గూలనేతు నేనుండగ నీ
కెందుకుభయము మజ్జనుఁడా| యిపుడింతటిపనికేఁ జాలసటోయీ ॥ త॥

వ. అను భీముని వాక్యంబు లాలించి, నరునితో నకులుం డిట్లనియె. 20

శా. అన్నా యర్జున ! ధర్మజుం డనిలజుం ♦ డన్నట్టి వాక్యంబుల
న్విన్నన్ధర్మపథంబుఁ దెల్పెమనకు ♦ న్వెన్నుండు బల్చుటమై

యున్నంబోరజయించి కావదగ నీ ♦ వొప్పారఁగా నిట్టి యా
పన్నంబో గయునెల్ల వేల్పులు భవ ♦ త్ప్రావీణ్య మగ్గింపఁగన్. 32

వ. అనిన నకులు పలుకులు విని మహేంద్రనందనునకు సహ
దేవుం డిట్లనియె. 21

చ. వనటయు నేల? సోదరుల ♦ వాక్యము చొప్పున సేయఁగాఁదగున్
వినుతగుణాఢ్య! ధర్మము గ ♦ ణింపను బంధుహితైన కృష్ణుతో
ఘన కలహంబు వచ్చెనని ♦ త్రిదశస్తుతుఁడు కూడ వచ్చునే?
వనరుహలోచనుం గెలిచి ♦ వచ్చి గయుం గణించుమా విభున్. 33

వ. అనిన సహదేవుని పలుకులు విని యాజ్ఞసేని ద్రౌపది
యిట్లనియె. 22

బిలహరి—త్రిపుట. 18

ప॥ చిత్తగింపుము మొఱ హృదీశ్వరా!
శ్రీకరా! సుభద్రాక్షీశ్వరా॥ చి॥

అ॥ క్రొత్తలే ధర్మములు? తెలిసిన
కోవిదుండవు కౌతుకంబున॥ చి॥

చ॥ చిత్తజ జనకుం డరయగ మన।
నెత్తిమీఁది వాఁడైన గయున।
కత్తరి దయతో నీవొసఁగిన।
యాభయమ్మును విడువఁగ రాదేమైన॥ చి॥

చరణము.

ఇప్పుడగ్రజులాడినట్టి। యొప్పుమాటలఁ జెల్లఁ జేసి।
గొప్పగాఁ గీర్తింపఁబట్టి। గొల్లదొరల దురాశఁ గొట్టి॥

చ॥ తెప్పున నిగ్గంధర్వేశుని। నీ సత్యము నెడఁబాపుమని।
చెప్పవలెనె? బహుధర్మంబులు। చెలికాఁడా! నీ హస్తగతములు॥ చి॥

వ అనిన సోదరుల వాక్యంబులును, బాంచాలి పలుకులును, విని గయుని రక్షించుటయే పరమధర్మంబని నిశ్చయించె నిల్లుపాండవు లభయంబిచ్చి, యాగయు, నిర్భయుంగావించి, తనయొద్ద నుంచుకొని యుండి రట్టియవసరంబున. 29

మంజరులు.

30. హరితనదోయిట నర్జునకర్ఘ్యం । బనఘాత్ముఁ డై యిచ్చి
దురాత్ముఁడైన గయుఁడర్జునుకడ నుం । డుట కృష్ణుఁ డెఱుఁగ డని.

31. వేగవంతు రావించి యానతి నీ । వేగ ద్వైతవనంబునకు
బాగుగ నరుకడనున్న గయుని వే । వేగఁ దోడి తెమ్మనెను.

సీ. అనవిని వేగంబ ♦ నా వేగవంతుండు
ద్వైతవనమునకుఁ ♦ దరలిపోయి
పంచపాండవుల నా ♦ పంచను వీక్షించి
వారిమన్ననలంది ♦ వారికునతి [illegible]
మారసి వారితో ♦ ద్వారకా నిలయుండు
పలికిన వాక్యము ♦ దెలియఁజెప్పి
కమలాక్షునొద్దకు ♦ గయుని నాతోఁబంపు
మో కవ్వడి! యనంగ ♦ నా కిరీటి;

గీ. శరణుఁజొచ్చిన నీగయుఁ ♦ గరుణఁ జూచి
మరలరిపునకు నిచ్చిన ♦ దురితమునకుఁ
గలదెపారము ? నేనీయ ♦ గయుని హరికి
వివరముగఁదెల్పు మీమాట ♦ వేగవంత ! 34

గీ. అనినవిని వేగవంతుఁడా ♦ యబ్జనేత్రు
కడకుఁ జని మ్రొక్కి నరుని వా ♦ క్యములుఁ బొంక
వేయుల కుశలమునుఁ దెల్ప ♦ విని కిరీటి
మాటలకుఁ గృష్ణుఁ డగ్ని స ♦ మానుఁడగుచు. 35

చ. తన కనుదోయికి న్మదము ♦ తట్టి మెలంగుచునున్నవాడు క్రొ
వ్విన తగరద్రిఁదాఁకుగతి ♦ వీఁడునను న్గవియంగనెంచినాఁ
డని మొనసర్జునుం డణువు ♦ నద్దని నేనలఁదొక్కఁ దోమ దం
తినగుమ నేను సన్నఁతఁడు ♦ డీకొనిరూపఱిపోయెఁజుమీ! ౬౮

వ. అని కోపోగ్రుండయి పల్కి చక్రధరుం డక్రూరుని రావించి యాతనికిట్లనియె. 24

వసంత—చతురశ్ర. 14

ప॥ చను మక్రూరుఁడ!। శక్రతనయుకడ।
కనుమానింపక। నతిరయమునసిక॥ చ॥

అ॥ అనఘుఁడు ధర్మజుఁ। డును బవమానజుఁ।
డును గవలు ద్రుపద। తనయా శుభప్రద॥

చి॥ వినునట్టుల నావాక్యంబులుగా।
విజయుతోడఁ బల్కుము శీఘ్రముగాఁ।
దనువుమఱచి నాకవకాగ మొన।
ర్చినట్టి గయునివిడిచిపెట్టు మనియనఁ॥ జ॥

చరణము.

పాండుపుత్రులార! నేటితోడను।
బద్ధనేత్రులకు మీకు సఖ్యమును।
దిండిపొత్తు జెల్లెనని వచింపు మ।
తండు మీమొగముఁ జూడఁడిక ననుమా॥

మి॥ భండనమున హరిచే మృతినొందకఁ।
బరువడిగయు విడుపుమన్న విడువకఁ।
జండితనముఁజూపిన యుద్ధమునకు।
లెండు రండటని పల్కి రమ్మటన్న ॥

వ. అనియిట్లు శ్రీకృష్ణుండు పలుకగా విని మహాప్రసాదంబని యక్రూరుండు శక్రకుమారుని కడకరిగి కాంతసేవు మృదుమధుర వచనంబులం బ్రొద్దుపుచ్చి ఫల్గునా! శ్రీకృష్ణుండు పంపఁగా వచ్చితి. 25

గీ. అనిన నక్రూరుఁగనుఁగొని ♦ యర్జునుండు
పంకజాక్షుండు నిన్నేలఁ ♦ బాపెపిలుకు
సేమముగనున్నవాఁడె యా ♦ శ్రీధరుండు
వేగ నాకానతిమ్మిక వి ♦ వేకసాంద్ర! 37

వ. అనిన శక్రనందనున కక్రూరుండిట్లనియె. 26

మ. వసుదేవాత్మజుతోడ నేలను వృథా ♦ వైరంబు నీవూనితో?
పసులంగాచెడు గొల్లఁగాఁ దలచితో? ♦ బ్రహ్మాండభాండోదరుం
డసమానుండతని జయింపఁగల వ ♦ య్యా నీవు? భీభత్స! నా
రస పత్రిక్షుసకీ గయాఖ్యునిడుమా! ♦ రమ్మా! హరిం జేరఁగన్.

వ. అనిన నక్రూరున కర్జునుండిట్లనియె. 27

క. గయుఁడు తన ప్రాణభయమున
రయమున నను శరణుఁ జొచ్చి ♦ రక్షింపుమనన్
భయముడిపి యభయమిచ్చితి
గయునెట్టుల విడుతు హరికిఁ ♦ గార్యంబేలా? 38

మంజరులు.

32. అనవిని యక్రూరుఁడుఁ గృష్ణునికడ | కరిగి నమస్కృతి జేసెన్
దనతో గయునంప ననుచు నర్జునుఁ | డనినటులఁ దెలియఁ జేసెన్.

33. అపుడా హరి పరమక్రోధుఁడయి | యా సుభద్ర రావించి
చపలేక్షణ! గయునంపుమని నరున | కుపదేశింపుము మించి.

క. అనిచెప్పి వీడుకొల్పిన
మనమున భయసంభ్రమములు ♦ మల్లడిగొనఁగన్

వినమితమై ద్వైతవనం
బునకేగెను బల్లకెక్కి ♦ మునుపలు గొలువన్. 39

గీ. ఇటులనే తెంచి తనహృద ♦ యేశుఁడైన
పార్థుఁ(గోసి) మొక్కినిల్చినఁ ♦ బడఁతిఁ జూచి
చిఱునగవు వెన్నెలముఖేందు ♦ సీమయందుఁ
దాండవింపంగ నగుఁ జిక్కి ♦ ధమునఁ బలికె. 40

శహనాచి—చతురశ్ర. 15

ప॥ క్షేమమే కద? తెలియఁగఁ బలుకుగుణవతీ!॥ క్షే॥
శ్రీసతీ। రేవతీ। సులక్షసతీ!॥ క్షే॥

అ॥ కామసుందరీ। కలితసుందరీ! కమలకంధరీ! కరి బం
భరీ! శ్రీహరీ। ప్రియసోదరి! యమృతాధరి!॥ క్షే॥

చరణములు.

1. నందయశోదాది। బృందముదాయాది। జనుల।
నలరువఁగనకను ముదమున। నలరుచునుగదా? యువిదా!॥ క్షే॥

2. వా। రిజనేత్రుని సతులకు వా। రలసుతులకు వసుదే
వా! ద్యఖిలబాంధవులకును వా। లాయముసుభమే? సు
వా। ననుజూడఁగ వచ్చితివా? యిటకేమికారణము వా। కొను
మింక వినువరకును వా। యదు నాసందేహము వా। రిజనేత్రి!
శుభగాత్రి!॥ క్షే॥

మంజరులు.

34. వినవినిసుభద్ర ధనంజయున కి। ట్లనియెను ద్వారావతిని
ఘనమ్ముదమున రామకృష్ణముఖ్యులు। తనరుచుండి రతి ధృతిని.

35. వెన్నుఁడు ననుఁ బంపెను నీసన్నిధి। నున్నగయునిఁ దెమ్మనుచున్
గ్రన్ననఁ బంపుము జీవితేశ! నా। విన్నపంబు దయవినుచున్.

సీ. నీకు నెచ్చెలి కాడ? ♦ నీకు మఱంది కాడ?
ప్రాణపదము కాడ? ♦ బహులు వేషఁ
బడక యే నీతోడ ♦ నడుచుచు నీవోడ
కుండ మేలిడు కాడ ♦ తప్పు కాడ?
విపదబ్ధి నీ వేడ ♦ వెఱతువోయని పేడ
కుండి తెప్పగువాడ ♦ తెలుపు కాడ!
వెన్నునకీ వేడ ♦ నెన్నడు మాఱాడ
వేమి కర్మము? మేడ ♦ మొందినాడ
గీ. విట్టి విధమున నల్లాడ ♦ పెట్టువాడ
వగుదువని స్వప్నమునఁ గూడ ♦ నటుకాడ!
తలఁచలేదెవ్వనికోడ ♦ నలఁతివాడ?
యేమి సేయుదు? నీ వేడ? ♦ కృష్ణుఁడేడ? 41

హిం॥ తోడి— చతురశ్ర.

ప॥ నాదు మొఱ వినుమో వరా!॥ నాదు॥

అ॥ వాద | మేలను? మాను |
శ్రీదా | మోదముతో ॥ మర్యాదా? యిట్టి వెరము |
నీదా | యాదులు పిన్న | మీద | చేసింపునాకది |
ఖేదమతి మోద | మగుఁ గాదా? | కాన |
రాదా? దయ | లేదా? నామీద॥ నాదు॥

చరణము.

చాలా | ననుఁ జూచి భద్ర!
శైల | పతియనవొప్ప |
బాల | కృష్ణుఁడు నిన్ను |
నేలఁ! గల్గెను శుభ |
శీలా! | కేశవభక్తి |

లోలా ! యిది మేలా ? | చల | మేలా ? | జా |
గేలా ? రిపు | జాలవి | ఫాల !॥ నాదు॥

వ. అనిన విని ప్రియురాలికిం బ్రియుం డిట్లనియె. 23

మ. చెలియా ! యిట్టి ప్రలాపమేల ? వినునీ ♦ చిన్నినా కెన్నఁగన్
జెలియున్ మేనమఱందియుం గరుణతో ♦ జేపట్టిరక్షించు న
క్కులదైవంబగునైన ముందభయుదో ♦ క్షుల్వాల్కినేఁ బోరిచితిన్
బలుకులొప్పంకెటుసేతు నగ్గయు నెటు♦ల్పంపింతుఁ జాల్పాపిష్ఠురన్. 42

జంఝూటి—చతురశ్ర. 17

సు॥ ప॥ గోవులఁగాచెడు | గొల్లఁడటంచును |
భావములోపల | భ్రమసితివా ?॥ గో॥

అ॥ శ్రీవిభుఁడాద్యుఁడు | దేవకీపుత్రుఁడు |
పావనరూపుఁడు | ప్రాణసఖా!॥ గో॥

అ॥ ప॥ ఔనే ! కృష్ణుఁడు | హరిజగదీశ్వరు|
డైననధర్మముఁ| బూనునటే ?॥ ఔ॥

అ॥ మానవుఁడైనను | మానకధార్మికుఁ |
డైన నతఁడెహరి | యానిలలో॥ నా॥

సు. ఆలమునందున ♦ నజహరులైన గో
పాలునిఁ గెల్వఁగఁ ♦ జాలుదురా ?
కేలను జక్రము ♦ లీలను దాల్చినఁ
గేలుమోడ్చక హరిం ♦ గెలిచెదవా ? ॥అ॥

అ॥ గాండీవమందిన ♦ గరుడహయాదులు
భండనమునఁ దెగి ♦ పాఱరటే ?॥
గండఁడు హరియని ♦ కడుబెదరించెద
వండజాక్షి ! యిటు ? లుండనటే? ॥ గా॥

వ. అనిన సుభద్ర యిట్లనియె. 29

సీ. హృదయేశ ! మీరును ♦ గృష్ణుండు సమబలుల్
సమతారతమ్యులు ♦ చర్చసేయ
సర్వవిధంబుల ♦ సము లంచు మును నర
నారాయణాభి ధా ♦ నములనొప్పు
మునులంచు భూభార ♦ ము ను మాన్పనవతరిం
చిన ఘనులంచు నం ♦ దున నరుండు
మీరంచుఁ గృష్ణుఁడు ♦ నారాయణుఁడంచు
నారదుండనవింటి మీరుభయులు

గీ. ద్వంద్వయుద్ధంబుసేయ ని ♦ ద్దఱికిజయముఁ
గలుగ దెవ్వరికిఁ గీడైన ♦ గంటకంబు
నంటియాఱను బోలె నా ♦ కార్తికలుగుఁ
గానగయ్యమునిల్పనఁ బ్రోవు ♦ కరుణ వెలయ. 43

మంజరి.

తోడునీడగా నన్నలరించెడి । తోయజాక్షుడను మీరు
వేడుకగూడిన నెవ్వరైన మీ । వ్రేలునువంచఁగలేరు.

వ. అనిన విని యర్జునుండిట్లనియె. 30

ఉ. ఆజలజాక్షుఁడే సముల ♦ మంచు విరోధము మానుమంచు నీ
రేజదళాక్షి! యంటివి న ♦ రే! నృపధర్మము శూరవృత్తి నే
యోజఁదృణంబుగా నెన్నఁగన ♦ న్నిసమున్నగలన్న నీర్ష్యయుక్
నైజము లాడువారలరు ♦ నింతిరో! నీవటులంటి వి త్తఱిన్. 44

గీ. సమరమున నాకుఁ గీడైన ♦ స్వర్గసుఖము
నీకుఁ బుట్టింట నెప్పుడు ♦ నిల్చుసుఖముఁ
గలుగునఁ పూన్కి విడిచి యి ♦ గ్గయుని విడువఁ
జనుము నీవింక సోదరా, ♦ జ్ఞా ప్రవర్తి ! 45

వ. అనిన సుభద్ర తలవాంచి, నిరుత్తరయై యుండె. అప్పుడు ధర్మరాజాదు లిట్లనిరి. 31

సీ. నరుని పూనికఁ దీర్ప ♦ న్యాయమంబు పగఁబూనఁ
జనదంచు ధర్మరా ♦ జనియె ననుచు
చండ గదాదండ ♦ మండిత భుజమె నా
కండయౌటని భీముఁ ♦ డనియె ననుచు
వనములం గృశియించు ♦ వారికైఁ గవియు, ట
న్యాయమనుచు నకులుం ♦ డనియె నను
కవ్వడిన్మన్నించి ♦ గయునిఁ బోనిమ్మటె యుత్త
మంబని సహదేవుఁ ♦ డనియె ననుచు

గీ. తనదయామృతమున నిరం ♦ తరము నెరుగు
ఘనతరులఁ గిన్క ఖండింపఁ ♦ జనదటంచు
మనుపఁ దగునని ద్రౌపది ♦ యనియె ననుచు
వాసిగానీదు చిన్నన్న ♦ తో సుభద్ర ! 46

వ. అనినవిని సుభద్ర ఖిన్నురాలై వెన్నుని కడకేగి పంచపాండవులును, పాంచాలియు వచించిన వచనంబు లతనికిం దెలియఁజెప్పిన శ్రీకృష్ణుం డత్యాగ్రహంబున బలరామ సాత్యకులతో నిట్లనియె. 32

పూర్వకల్యాణి—త్రిపుట. 18

ప॥ వింటిరా? యప్పాండవేయుల | ప్రేలడంబులు? భ్రాతలారా!॥ విం॥

అ॥ కొంటెలై మిత్రద్రోహమునకుఁ | గూడినార! విరోధులట్టుల॥ విం॥

చ॥ గెంటకఁ దమకేఁ జేసినయుప |
కృతులు మఱచి గ్రుడ్డుపిల్ల వెను
వెంటనంటి వెక్కిరించు క్రియ
వెక్కిరించినారట దుర్మదులై॥ విం॥

చరణము.

ఇంతకుం జెనుకాలము క్కల | హీనులకు దుర్గతియోఁ గావున
వింతబుద్ధులుఁ గలిగె ననుభ | వింతు రాఫలము॥

మి॥ సంతకాకారంబునఁ జ | కాంియుధమున వారలకాంతము |
లింతింతలు జేసెదనెండిక | నేలఁజాలి ? గర్వాంధులనై॥ ఇం॥

వ. అనిపలికి బలభద్రానుజుండు సుభద్రకిట్లనియె.

మ. కలుషాత్ముగ్నయు నేలఁ గాచెదవు? వే ♦ గంబంపు మా నాథ! యు
చెలమిన్నీవు వచించిన న్వాడువకు ♦ న్నే ? నీకెక్కచ్ఛద్రపైఁ
గలమోహంబునఁ బల్కనైతి వలుబం ♦ గన్పొంచు ప్రకృతిక వా
రలకన్న న్నకుమన్వరించు పగతే ♦ రామాళికి నాథన్రల్. 47

క. కావున నాథ రవినఁడు
నా వాక్యములన్న ! తూనుచు ♦ నాతోనన, నే
లావచ్చితి నే ? సిగ్గె
నావల దే ? పోయియుండు ♦ నాథునియొద్దన్. 48

వ. అనిన సుభద్ర దుఃఖసముద్రమగ్నయై యిట్లనియె. 33

నీలాంబరి—త్రిశ్ర. 19

ప॥ ననునేలరా! నిలఁజాలరా! నాన్నైఁ | నినకరాఁలరా!॥ న॥

అ॥ అనఘా! కృపాకరా! శ్రితాశ్రి | హర! శ్రీకరా!॥ న॥

చరణములు.

1. దీనులైన పాండవులకు | దిక్కునీవేరా!
గానలోల! తప్పుసైచి | కరుణఁ గావరా!॥ న॥
2. నీకునాకు సఖుఁడుఁగాడె | పాకశాసని? |
నా కశుభముగాఁ దునుమట | నీకు నేనుమే?॥ న॥

3. నలినపత్రినేత్ర! జగ | న్నాథపోషణా!
చెలియలి నడికింపఁ దగునే? | కలుషభీషణా!॥ న॥

వ. అనుటవిని సాత్యకి కృష్ణున కిట్లనియె. 34

మంజరులు.

36. ఉల్లమందుమన మన్నచెల్లెలిటులఁ గడుఁ | దల్లడించెఁ గనుమన్నా!
చల్లనిపల్కుల నోదార్చుము రం | జిల్లునటుల వినుమన్నా!

37. అన్నా! కృష్ణా! గయునికొరకు మన | యర్జును వధింపఁదగునా?
క్రన్నన దయతో నతని ప్రతిజ్ఞను | గావుము పంకజ నయనా!

వ. అనినవిని సాత్యకితో కృష్ణుండాగ్రహంబున నిట్లనియె. 35

మంజరి.

38. నాప్రతిజ్ఞ కొనసాగవలదె? యా | నరుని దునిమి యాగయుని
నాప్రధనంబునఁ బట్టితునింతు పై | న్యములఁ గూర్చుమి త్తరిని.

సీ. ల్లనిన సాత్యకియప్పు ♦ డఖిల యాదవులను
యుద్ధసన్నద్ధులై ♦ యుండఁజేసె
నంతట నారదుం ♦ డాకరిపురి కేగి
కృష్ణార్జునులకును ♦ తత్కృష్టముగను
గలిగిన కలహంబు ♦ కారణంబంతయు
దెల్పిమీారద్రజును ♦ దెసకుఁదోడు
గాఁజనుండని చెప్పి ♦ కలహభోజనుఁడేగఁ.
బ్రాజ్యసంతోషిత ♦ స్వాంతుఁడగుచు

గీ. ద్రోణశాంతనవ కృప దు ♦ ర్యోధనాదు
లెల్లఁ దమసైన్యములతోడ ♦ నిందజునకు
బాసటగవచ్చి యుభయ శు ♦ భములఁ గొని
యనికిరానుండి రచ్చట ♦ నచ్యుతుండు. 49

క. హలధరసాత్యకు లిరువం
కలఁ బ్రద్యుమ్నుండు నడుమఁ ♦ గడఁకఁబుష్కరుఁడున్
జలజాక్షుఁడుఁ ముందైయును
బలములతోఁ గడిమి నెడలెఁ ♦ బ్రధనంబునకున్. 50

మంజరులు.

39. పాంచజన్యమున భాసిలుశంఖముఁ । బద్మాక్షుఁడు పూరించెన్
సంచలించెఁ గులగిరులు సభనుగలె । సర్వంసహయుఁ జలించెన్.

40. ఆనాదము విని ధర్మజుఁ డిట్లనె । సజ్జనుతో కృష్ణుండు
యీను సేనలఁగొని మనతో సంగరమును । జేయవచ్చెఁ బ్రబలుండు.

వ. అనినవిని భీభత్సుం డత్యుత్సాహమున; 86

భైరవి—రూపకము. 20

ప॥ సమరమునకు వెడలెనప్పుడు ।
సవ్యసాచి, సరగ లేచి॥ స॥

అ॥ సుమనసపతి సుతుండు భా
సురమకుటము శిరమునఁ దగ॥ స॥

చరణము.

హరుఁడొసఁగిన పాశుపతముఁ ।
గరమునఁ జేరిచి యనలుఁడు ।
కరుణనొసంగిన యాఘన ।
గాండీవముభుజమునఁ గదు ।
మురియఁగ నిందుఁడిచ్చిన ।
పొలుపగు నద్దేవదత్త ।
మురుతర హస్తాగ్రంబున ।
నొప్పఁగ నుత్సాహంబున ।

మి॥ ఖరశర గణములు ధరించి।
గయుని నిషంగమున నుంచి।
గురునాశీస్సులను గాంచి।
పురహరు మదిలోఁ దలంచి॥ స॥

వ. అయ్యవసరంబునం బాంచాలి కి[illegible] నాయకుఁ గిరీటి కిట్లనియె. 37

శా. గోచారం బతిఘోరమై యిడుములం ♦ గూర్పం, దా[illegible] నాదికిం
బ్రాపించంబగు రాజ్యమోడి వనుల ♦ న్వర్తిల్లుచుం బంగ[illegible]
కోపం బింతయు లేఁక గొనవ [illegible] ♦ ద్ధుంగూర్చు శత్రు[illegible]
నా చక్రాయుధధారి కైత విషయే ♦ మానోకదా? వల్లభా! 51

వ. అనిన ద్రౌపది కర్జునుం డిట్లనియె. 38

గీ. కడఁకమునఁ గృష్ణు నోడించి ♦ గయునిఁ బెంచి
యశముఁ గనక హరిం గాంచి ♦ యోడలుఁ గాంచి
గయుని హరికి సమర్పించి ♦ కలుషసంధి
తునిగఁ జేయుదె? యది పంచి ♦ కొనఁదలంచి? 52

మంజరులు.

41. అని ద్రౌపదితోఁ బలికి శస్త్రాస్త్రతన | యాదిఁ గొని [illegible] తన [illegible]
జనకాదులు దుర్యోధన కృప ద్రోణ | తనయాదులు [illegible]

42 [illegible] | [illegible]
[illegible] | [illegible]

వ. అప్పుడు పాండుపుత్రులు చతురంగ బలంబులుం [illegible]
[illegible], [illegible] శ్రీకృష్ణుని [illegible]. 39

దేశీయతోడి—రూపకము. 21

ప॥ సైన్యముఁ గనుఁ గొన్నా। నా। శ్చర్యమైయ్యెనన్నా! యా॥ సై॥

అ॥ మాన్యచరిత ! చూడుకనుల । మానుగ నప్పాండవుల॥ సై॥

చరణములు.

1. కౌరవులకు మున్నోడిరి । కాదె పాండవులు బలములు ।
వీరికెటులఁ గలిగెనో ? యీ ।
వారువములు వారణములుఁ । దేరులుభట వారముల్॥ సై॥

2. ఇన్నిబలంబులు వీరికి నెక్కడివో ? తెల్పుమన్నా !
తిన్నఁగనది తెలియువఱకు ।
వెన్నుఁడ ! నా సంశయమికఁ । గన్నన దీఱదు కదయీ॥ సై॥

వ. అనిన విని కృష్ణుఁడు నవ్వుచు నాక్రీడికి ట్లనియె. 40

శ్రీరాగము—త్రిశ. 22

ప॥ సందేహమునికఁ దీర్చెదఁ । జక్కఁగవినుతమ్ముఁడ ! సీ॥ సం॥

అ॥ సందర్శించుము ! నిపి । సంగతి నింకా మెఱుఁగవె ?॥ సం॥

మి॥ పొందగు చతురంగబలం । బులతోఁ గౌరవులు పాండు ।
నందనులకు బాసటగా । నిందులకే తెంపిరి యీ॥ సం॥

చరణములు.

1. కవ్వడికిని నాకుఁగయుని । కతమునఁ బగయొదవ్వెనటని ।
చివ్వునఁ బాండవులకు నని । సేయుఁదోఁ [illegible] చ॥

మి॥ దివ్యబువ్వఁగలిగిన ముని । చెప్పనఁ గౌరవులవ్వని ।
యివ్విధమున బలములుగొని । [illegible] సం॥

2. పాండుపుత్రులిలా కృష్ణుని । [illegible] ని ।
భండనమందు వారికవి । నడిదోడ్పడె శ్రీకృష్ణుని॥

మి॥ ఖండించినచైని సులువు । గాఁ బాండవులను వధించి ।
దండిగ నఖండరాజ్యముఁ । దామేలఁ దలంచిరి యీ॥ సం॥

గీ. అనుచు వనమాలియిట్లు సా ♦ త్యకికిఁదెల్పి
కట్టెదుట దిట్టతనమున ♦ గాండివంబుఁ
బట్టినిల్చిన దేవేంద్రు ♦ పట్టిఁజూచి
కట్టలుకనందుపట్టి యి ♦ క్కరణిఁ బలికె. 53

మ. దినమొక్కంటికి నూరుగండములతో ♦ దీర్ఘాయువుం బొంది నీ
వనిశంబస్మ దపారరక్షణను సా ♦ ధ్యంబొందఁ నీవిష్ట చే
సిన మేళ్ళన్నియు సున్నఁజుట్టి గయునిం ♦ జేపట్టి గర్వంబు చే
లి నమున్మార్కొనవచ్చితే కలఁడె మి ♦ త్రద్రోహినిన్నున్వివా? 54

వ. అనిన విని యర్జునుండు శ్రీకృష్ణునకిట్లనియె. 41

పంచపాది.

మ. అహహా! పాండవపక్షపాతి వనఁ బ్రి ♦ ఖ్యాతినొప్పంగాంచెంది యి
మ్మహిమాకీపొనరించు మేల్విశదమే! ♦ మర్త్యాళికిన్, రాజ్యమా
యుహితశ్రేణికొసంగి లేమిడిని మా ♦ రారణ్యములొచ్చి నీ
మహితస్నేహము నెంచుచుంటిమి సదా ♦ మాంపాంగయన్నంత భీ
రహితుం జేసితి నేనుగా నెపుడు మి ♦ త్రద్రోహి వీవహరీ! 55

మంజరులు.

43. ఎన్నిద్రోహములనైన నీవెయో | వెన్నుడ! చేసితివెంచన్
యెన్నఁడెట్టి ద్రోహములు సేయనే | నెవ్వఱువేళ్ళుబుడంచన్..
44. అనర్జునార్దనుఁ డనూవరోషం | బునందియిల్లనెఁ దులువా
ఘనంబుగా నేనొనర్చు ద్రోహము | లనెంచి వ్రేల్మడ చెదవా?॥

వ. అనిన శ్రీకృష్ణున కర్జునుం డిట్లనియె.

కల్యాణి—చతురశ్రి. 23

ప॥ నీవాచరించిన ద్రోహములను | నేవచింతువినుము నిజముగను॥ నీ
అ॥ దేవకీ తనయ! ముఖాముఖగను | దేటతెల్లముగ లెక్క
వెట్టుకొను॥ మీ॥

చరణములు.

చాన । మిన్నఁ ద్రుంచి తదియొక డౌనా? గోవ్రజంపుటలు కెం ।
డౌనా ? మామఁ దున్మటలు మూడౌనా ? మేన త్తపొందునా ।
ల్గౌనా ? చెల్లెలిఁగూడుట లైడౌనా ? తల్లినిఁ గూల్చుట లా ।
డౌనా? ద తనుఁ గట్టుట లేడౌనా? । ఇటులెక్క వెట్టినె ।
న్నైనిఁ గఁ వ్రు నీవైఁ తప్పలోక ।మైనఁజాలుఁ జెదు । గైనవాడనుచు
మానవులన సి । గైనలేదె ? యో! । గానలోల ! దొం । గలసర
దారుఁడ॥ పి॥

చరణము.

కృ. ఔరా! । యిదితప్పలాటివిఁ । మేరా ! నీవంటి జడాత్ములు ।
కూర్మిరా! తమతప్ప లెఱుంగరు । కాగా ? మాటలతోఁగార్యము ।
లౌరా? గయునిన్మెకసికే । మేర । లేనిసికులొసంగెద ।
లేరా ! యీయమన్నఁ బొటకఁ।బోరఁ । బిజికితనముఁ బూనక ।
శూరుఁడనైనిలు।మోరి! నన్నునీ।వారలతోరణ।ధారుణిఁగూల్చి ను ।
ధీరుఁడనైగయు । బీరమడ చెద । నేటికడనీవు । నేఁచితె నుడు ।
లౌర ! దొంగనె । ల్లెటిఁ జెప్పుమిఁక॥ నౌరా॥

వ. అనిన శౌరికి సునాసీరియిట్లనియె. 42

మత్తేభవిక్రీడితము.

శా. బావా! సత్యముఁబల్కినాడవు గయున్ ♦ స్పష్టంబుగా నీయఁబో
నీవద్దన్ దృఢమైనవాక్యములు రా ♦ డింపంగ • నేనెప్పటిన్
నావద్దన్ శితభల్లముల్గలవుకే? ♦ నాళీక పత్రాక్షు ! ని
న్నీవిశ్వంభరఁ ద్రుంచి యీగయుని నే ♦ నెల్లైన రక్షింతు నీ
వవేళంగొని జుట్టవే పెరుగు బా ♦ లెన్నడున్ దొంగవై .
గోవిందా ! భళి ! గొల్లలిండ్లఁజొరి సి♦గ్గున్లేదు దొంగన్నయా. 56

వ. అనిన విని పుండరీకాక్షుండు మండిపడి ఖాండవ దహనున
కిట్లనియె. 43

దర్బారు—చతురశ్రి. 24

కృ॥ ప॥ ఓరోరి క్రూరా! పేలకురా! యీ।
నీరబాస్త్రమున నిన్ను। నీఱు సేతురా!॥ ఓ॥

అ॥ [illegible]దవై యిక। బోరును పాల్[illegible]।
బౌరుషముండినఁ। [illegible]వరంబు సంధునఁ నో॥

అ॥ ప॥ కానిమ్ము కృష్ణా! నీయస్త్రముల। ఘోర
రాక్షసాస్త్రముల। సహింపఁగలవా?॥ రా

అ॥ ఓ నళినలోచన! నానాగసంబుల।
నీనారసముపోవు। నీసుతులుఁ[illegible]॥ రా

కృ॥ ప॥ ఈ శక్తి [illegible]నమున। [illegible]।
యాతకముని పురమునకుఁ। బోవలెఁ జూడరా!॥ ఓ॥

అ॥ ప॥ నీ తమ్ముఁడే యాస్త్ర। పాతంబునం గూల।
నేఁడు గానోర్తు। వీమాఱు భారము॥ రా॥

వ. అనిన నరునకు నారాయణుండిట్లనియె. 44

ఉ. అల్లదె చూడుమీ! సురసతీ ♦ తాస్త్రకిరాతకుల న్నరలిపై
డొల్లను దాటి పంక్తులుల ♦ ద్రోణ సుయోధన భీష్మ పద్మిని
నల్లన పుత్రి శీర్షములు ♦ వాసవనందన! నిన్ను గొల్చు వా
రెల్ల బుధాళి ప్రశంసగల ♦ శీఘ్రముగాన నోసుమస్మతి! 57

వ. అనిన నారాయణునకు నరుండిట్లనియె. 45

ఉ. పోయినవారిఁ బేర్కొనుటఁ ♦ బోలునె? రావనమాలి! భీకరా
గ్నేయ శరంబున న్బురుష ♦ కేసరులౌ భవదీయ బాంధవుల్
హాయిగ దూరదు నందనా! యని మ ♦ హార్తిసిఁ గుయ్యిడుచున్ మృతించిర
న్యాయముగాను జేతను ♦ నన్మఱలం బ్రతికించుకొమ్మికన్. 58

వ. అనిన నందనందనుం డింద్రనందనున కిట్లనియె. 46

శ్రీరాగము—చతురశ్రి. 25

ప॥ చూడుము ధనంజయుఁడ నిల్చిన నీ । సోదరులను గనులఁ॥ చూ॥
అ॥ వీడుము నీవిటిగయుని । నను । వేడుము రక్షించుమని ।
వేడుకన్ననిను । నేమ్రొక్కుంచి కా । పాడు కొంటు నా ।
ప్రతిజ్ఞ రయామున ॥ చూ॥

చరణములు

1. ఇపుడా ద్రోణుఁడును । భీష్ముఁడు । ప్రముఖ తనూజుఁడును ।
దపనపుత్రుఁడును నాసైం । ధవుఁడును శల్యుఁడును ॥
గపటశకునియును । గల బాహువులు నా । విపుల శరాగ్నుల ।
తపించిమడిసిరి॥ చూ॥

2. నీపక్షంబునను । మిగిలితిర । నీవు ధర్మజుఁడును ।
నాపక్షంబునను । మిగిలితిమి । నాయన్నయు నేను । ని ।
ష్కాపట్యంబున । గయునొసంగి నా ।
ప్రాపు నిల్పికొను । మో పార్థుఁడ విను॥ చూ॥

సీ. అనిపల్కి శ్రీకృష్ణుఁ ♦ డర్జునుపైఁ బ్రేమ
యనిశంబుఁ దనకెక్క ♦ డగుటచేతఁ
దన పరిభావమేలుం గ ♦ కను గొల్లవానిఁగా
నెంచి గయుం దన ♦ కీనఁడేమొ?
యని తన మాహాత్మ్య ♦ మును గిటమెఱుంగు
నట్టుల మత్స్య కూ ♦ ర్మాదులైన
పదిరూపములును నే ♦ ర్పడ విశ్వరూపంబుఁ
జూపి నన్నుజయింప ♦ నోపవకట

గీ. నీవు నిష్కారణంబుగా ♦ నేడు మడియ
గాగయాఖ్యుని నాకిచ్చి ♦ యాత్మరక్షఁ

జేసికొనుమన్న వినమిత ♦ శీర్షుఁడగుచు
నిట్లువినుతించె శ్రీనాథు ♦ సింధురసుతుఁడు. 59

దండకము.

శ్రీ మన్మహాక్షీర వారాశి రాట్కన్యకా చిత్త నీరేజమత్త ద్విరేఫా! సరోజ ప్రభూతేంద్ర చంద్రావతంస ప్రద్యు శేషామర స్తోమ సన్మస్త కన్యస్త దివ్య ప్రశస్త స్ఫురద్రత్న కోటీరమాణిక్య నీరాజితాంఘ్రిప్రదేశోద్భవ స్వర్ణదీపావనాంభోసి మజ్జజ్జనాభీష్ట కల్ప స్వరూపా! విరూపాక్షపద్మాసనాదు ల్భవత్స్వాభవం బెన్న లేరన్న నేనెంతవాడన్? పరబ్రహ్మతేజో మయాకార! యీవాన చిన్కుల్ ధరిత్రీ పరాగంబు నంగల్గునల్సుల్ నభంబందు దీపించు చుక్కల్గనన్ లెక్కకు న్వచ్చిన న్వచ్చునేగాని నీనిర్మలంబౌగుణ శ్రేణులెన్నంగ ఋన్ బ్రహ్మనాల్గాననంబుల్ శివుం డైదుమోముల్ గుహుండారుమోముల్ సహస్రంబునుం దాల్చివారెన్న లేకున్న నప్పన్నగేశుండు మోముల్సహస్రంబునుం దాల్చి లెక్కింపలేదయ్యెనో వేల్పుఱేడా! జడుండర్ఖలుండర్ మహామోహవారాశి మగ్నుండ మూఢాత్ము నన్నేడు కాపాడు మోదేవతా చక్రవర్తీ! గ్రహస్తోమ రాడ్బింబమధ్య ప్రవర్తీ! చిదానంద మూర్తీ! జగత్ఖ్యాతకీర్తీ! జగన్నాథ దాసాంతరంగ ప్రవర్తీ! నమస్తే నమస్తే! నమః

వ. అని ప్రార్థించి, మురారికి నరుండిట్లనియె. 47

సీ. మును విపత్కారణ ♦ మున దెల్పకయెనన్ను
శరణుఁజొచ్చె గయుండు ♦ సరసిజాక్ష!
అభయంబొసంగి నీ ♦ కాపద యేమున్నఁ
జెప్పె నీకెగ్గుఁ జే ♦ సినవిధంబు
నందులకే నాత్మ ♦ నతి ఖేదమందియు
శరణార్థిని దువక ♦ క్షత్రధర్మ

•రక్షారతుండనై ♦ దీక్షవహించితి
నిప్పుడీగయుని నీ ♦ కిచ్చితేని

గీ. నరులు నను నగరే? నీవు ♦ నగవె? గయునిఁ
గాచి నాకీర్తి నిలుపుము ♦ గానలోల!
నీకృపన్నమ్మితిని హరి ♦ నీల నీల!
పంతమేల? సుశీల! గో ♦ పాల బాల! 60

గీ. అనిన వీనుల నాలించి ♦ యవనిఁగాంచి
శిరము నెంతయుఁ బంకించి ♦ పరిహసించి
యర్జును మొగంబుఁ దిలకించి ♦ యాగ్రహించి
యిట్టులనె హరికీడెంచి ♦ యీసడించి. 61

కన్నడ దర్బారు—త్రిపుట. 26

ప॥ సెరె సరే! నీప్రౌఢత్వము। చాలుఁ జాలికఁ గట్టిపెట్టుము॥ స॥

అ॥ తిరుగునెట్లు సింగంబు మ్రోల?
సరగమత్తగజంబో శేలా!॥ స॥

మి॥ పరమాన్నముఁ జల్లారక నే। పట్టిజుర్రఁగా వీలగునే?
దురితకర్మ గయుఁగూల్పనిదే। కరుణనంద నర్హత కలదే?॥ స॥

చరణము.

1. త్రాఁచుపిల్లకు నావుపాలే। త్రాగఁబోసి పెంచుటలుఁ బోలె
గోఁచిపెట్టిన నాటనుండి। కాచినందులకేరా మొండి!॥

మి॥ నీచునకీ వభయంబిడితివి। నీవునా కెదురు చెప్పితివి?।
• • కాచికొనర! యీబ్రహ్మాస్త్రము। ఖండించును నీమస్తకము॥ స॥

మ. బలభద్రానుజుఁ డిట్లుపల్కి కినుకన్ ♦ బ్రహ్మాస్త్రమున్వైచినన్
బలభిత్సూనుఁడు దానినేయ నవియే ♦ పైపైని బోరాడఁగన్

గలకం బాఱెను వార్ధులుఁ వసుధయుం ♦ గంపించె నక్షత్రమ్ములో
యిలపైరాలెను మార్గములొ్దోలఁగిరా♦యేణాంకమార్తాండులున్. 62

గీ. అపుడు కృష్ణుండు కవ్వడి ♦ నాగ్రహమునఁ
జూచి యర్జున ! నీబక్మి ♦ జూపుమనుచు
ఘోర నారాయణాస్త్రంబు ♦ ధీరుఁ డగుచు
వింటసంధించి విజయుపై ♦ వేసెనంత. 63

శంకరాభరణము—త్రిపుట. 27

ప॥ ఆహా ! యీయస్త్రమహిమ ।
సాహసేయఁగా శక్యమా॥ ఆ॥

అ॥ సాహరకలాకల్పగతుల । నీటుచెప్పిపోయె నయ్యాకసా॥ నా॥

చ॥ దాహముగొని దిగ్దంతులు జే ।
హాహో మొదటికూర్మము నాది వ ।
రాహము గంపించెను జలధి ।
వ్యాహములింకెఁ, బురహరుండుఁ జంకె॥ నా॥

మంజరి.

45 అప్పుడు నరుఁడు బ్రహ్మశిరోనామక । మస్త్రము గాండీవమునఁ
జక్కఁగబూన సంధించి హరుఁదలం । చి వల్కె నీ చందమునన్.

మ. సమవర్తి పితృ భక్తుండు ధరణి ♦ సత్య వ్రతుండేని ? ధ
ర్మమునే నెమ్మోఁ దప్పనేని ? నరుఁడు ♦ న్మాతన్ని యే సాధ్వియే
ని ! మహేశాక్తి దయాకరసంగ గలదే♦ నిక్ ? సిద్ధుఁగా కిమ్మహా
స్త్రము, నారాయణ నామకాస్త్రము నతి♦తప్పాశ్రివోదా పిమ్మె. 64

గీ. అని ప్రయోగింప నస్త్రద్వ ♦ యంబుఁబెనఁగె
సమదగజమును, సమదగ ♦ జంబు వగిది

వారణారియు నవ్వార ♦ నారికరణి
జయము నపజయమును లేక ♦ సమముగాను. 65

వ. అప్పుడు తనమహాస్త్రంబునుం గిరీటి యస్త్రంబు నిలుపుటం గని, హరి నరునకిట్లనియె. 48

గీ. సమరమందుఁ గిరీటి ! య ♦ ఝ్ఘారె ! మేటి
వగుదువు మహాస్త్రకుశలివి ♦ యధికబలివి
నిష్ఠదేవదయారస ♦ మీవు సరస
మించు నీచక్రిహతినిఁ ద ♦ ప్పించు కొనుము ! 66

మంజరి.

46 ఈచక్రాయుధ ధారకుఁ బ్రాణము | లిచ్చెదొ గయునిచ్చెదవో ?
చూచువారలెల్ల నవ్వ నీవె | చోటికైనఁ జొచ్చెదవో ?.

వ. అనుటయుం గవ్వడి యిట్లనియె. 47

జ్ఞలియతోడి—రూపకము. 28

ప॥ విడువను గయుని | నో | విమలాంబుజనేత్ర ! భయుని॥ వి॥
అ॥ మృడుఁడును ద్రుహిణుఁడును వీని |
విడువుమన న్జడుపుఁబూని॥ వి॥

చరణములు.

1. శౌరీ ! నీచక్రాయుధ | ధారను నాతలతెగఁ జని |
మేరలేని మేల్పదమునఁ | జేరి సుఖించెదను గాని॥ వి॥
2. ఇలనీకన్నను బ్రాజ్ఞులుఁ గలరే ? శుభగిరిమందిర !
చలమేలను నాప్రతిజ్ఞ | సాగించుము భోగిశయన !॥ వి॥

వ. అనిపలికి; 50

గీ. చండికారమణుఁడు మున్ను ♦ సత్కరించి
తనకొసంగిన కల్పాంత ♦ దహన భయద

కీలల హసించు దారుణ ♦ జ్వాలలొలుకు
పాశుపతమును బూనె నా ♦ ఫల్గునుండు. 67

వ. అట్టి సమయంబున; 51

ధన్యాసి—రూపకము. 29

ప॥ గిరిజావరుఁడరుదెంచెఁ । గృష్ణార్జునులకడకు॥ గి॥
అ॥ తోరన్విరులుగురియ । గదుం ।
దుభుల్గుభులన మొరయ॥ గి॥

మి॥ కరుణారసమొప్ప । హరి ।
నరులపోరు విప్ప । భయ ।
భరితు గయాఖ్యుని గొప్ప ।
భయమునంతి రొప్ప, గ॥ గి॥

చరణము.

1. బూదిగలుగ మేనితోడఁ । బునుకమాలికలతోడ ।
నూదెడుశంఖంబు తోడ । నొప్పగు జాబిల్లితోడ ।
గాదిలిముద్దు లేడితోడ । ఘనమగు వృషభంబుతోడఁ ।
జేదుగలుగు గళముతోడఁ । జిలువల తొడవులతోడ ॥

మి॥ నాదైవత గంగతోడ । నమరు త్రిశూలంబుతోడ ।
సాదరయగు గౌరితోడ । జగన్నాథునిఁ జూడ॥ గి॥

వ. ఇట్లరుదెంచి సదాశివుండు గదాధరున కిట్లనియె. 52

చ. దురమొనరించనేల? నరు ♦ తో నరుఁ డారయఁ బ్రాణమిత్రుఁడే
నరుఁడరియే? యనుగ్రహము ♦ న న్ననుపంధగు నీకుముద్దు సో
దరియగు నాసుభద్రకు ము ♦ దంబొనరించుము నీవెఱుంగవే?
నరసిజనాథ! పంతమిఁకఁ ♦ జాలును శాంతివహింపుమిత్రకిఁ. 68

గీ. నిన్నుఁగన కుమియుట గయు ♦ నేరమేమి
కతమొ యడుగ కభయమిడు ♦ టితని నేర
మీదురముఁ బెద్దసేయుట ♦ నాది నేర
మీదొరలఁ బ్రోచు భారము ♦ నీది కృష్ణ! 69

మంజరి.

47. అని హరుఁడచ్యుతునకు ముదమెనయఁగ నాడి; యీసున నీరీర
మ్మనిపిల్చిన నపుడిల్లినతిఁ జెపు | హరుని సమీపమునఁ జేరె॥

సావేరి—చతురశ్ర. 30

ప॥ ఈశా! | హర హర పర | మేశా!॥ ఈ॥
అ॥ నాశరహితా! గి | రీశ! కష్ట గణ | నాశ! గగనకేశ!
చిత్ప్రకాశ!॥ ఈ॥

చరణము.

శౌరి | నాయక! నేనిదయఁ | గోరి | సారెకు నద్భక్తిని |
జేరి | కొల్చెడిఁ బదములు నన | నారి | శుభకరమై చెలఁగు |
దారిఁ | జూపిమనుపునన్ని | సారి | నినుఁబోలు దయానిధు ॥
లేరి? | దక్కిరిఁ గ్రద్శూల | ధారి! | నీహృదయంబుననా ॥

మి॥ నేరమెంచకను | జేరఁ దీయుచు వి | చారము నామదిఁ |
గూరనీయక గు | మారుభంగిఁ గరు | ణారసమునఁ
గను | చారువాక్సహిత! | జగన్నాథనుత!॥ ఈ॥

మంజరి.

48. కరుణాకర! పురహర! శంకర! నినుఁ | గయుకారణమునఁగంటిఁ
పరగఁబోవ్రివనద నిదియె భక్త వ | త్సల! నిన్నే శరణంటిఁ.

వ. అని ప్రార్థించినం గిరీటికి శశికిరీటి యిట్లనియె. 53

ఉ. శూరుఁడవీవటంచు మధు ♦ సూదనుఁడేనును మెచ్చినాము నీ
కోరిక యేమనన్, గయునిఁ ♦ గూరిమిఁ బ్రోమటయే! యటన్నఁగం
సారిపదంబులం దిడుము ♦ చప్పున నగ్గయు నివ్వెఱంగఁదా
ణీరమునుండి తెచ్చి గయు ♦ ని న్హరిపాదములందు వ్రాల్చెడిన్. 70

వ. అపుడా గయుండు సంతోషిత స్వాంతుండై, రుక్మిణీ కాంతుని చరణారవిందములం బట్టి విడువక నిట్లు ప్రార్థింపం దొడంగె. 54

పీలు—త్రిశ్ర. 31

ప॥ హేమచేలా! ।న। మామియంటినో మవేలా?॥ హే॥
అ॥ సామజపతిపాలా! ।నా। జడుపుఁదీర్పఁ జాగేలా?॥ ॥

చరణములు.

1. క్రీడినేస్తకాడా! ।యా। క్రీడికరుణతోడ ।
నేడు నన్ను శిపునితోడఁ । గూడఁగాంచి వాడ॥ హే॥
2. కాళ్ళఁబడితిఁ గాన ।నను। ఖండింపందగవౌనా? ।
నీళ్లముంచినఁ బాలముంచిన । నీదె భారమ్మైనా । హే॥
3. క్రోధముఁ జాలించుము ।అప। రాధము సైరింపుము ।
సాధుమధురభాష ।జగ। న్నాథ సుకవిపోషా॥ హే॥

వ. అని ప్రార్థించిన విని; 55

మంజరులు.

49. అపుడాహరి తనకరము గయుని సిర । మందిడి యేలితినని యెన్
సుపర్వాణులెల్లఁ గొలువఁ బెక్కేండ్లు పెంపుగా మనుమనియెన్.
50. ఆసమయంబున హరిహరనరులను । నభినందించుచు సురలు
భాసురముగఁ గురియించి రాడుచును । బాడుచు వడిఁ గ్రొవ్విరులు.

వ. అట్టియెడం జంద్రశేఖరుం డింద్రనందనున కిట్లనియె. 56

మంజరులు.

51. పురందరాత్మజ ! వరంబడుగు స | త్వరస్నీ కొసంగెదను |వన|
పురాంతక ! యుధిష్ఠిరుండుఁ గోరిన | వరంబు లొసఁగుదు నెను.

52. అనంగవిని యుద్ధమ్మునోథ వాంతకుఁ | డగూన మోదముప్రబలఁగ| ధ |
ర్మనందనుని మొగమునుం గనుంగొని | యనెన్మధుర వాక్యములన్.

చ. యమసుత ! నీవుధర్మమున ♦ కాత్మ నతిప్రమదంబునంది నీ
కిమరవరం బొసంగుదు ర ♦ యంబునఁ గోరుమటన్న నియ్యి సి
న్నమసిన వారినందర్ని ♦ సత్కరుణం బ్రతికింపు మన్ననా
క్రిమనుని నిచ్చెనవ్వరము ♦ గ్రక్కున లేచిరటన్నజీవులై. 71

వ. అంతట నందఱును గయునూరడించి, నిజనివాసంబులకరిగిరి. గయుండును నందతీర్ణ్వీడ్కొని మణిపురంబున కేగి యథాస్థితిని సుఖుం చుచుండె. 57

మంజరి.

53 మానవవరులార ! వింటిరే? యా | మఘవసూను సూనృతము ?
దానవారి శరణాగత రక్షా | దక్షు సుబిరుదాంకితము ?

ఫలశ్రుతి.

ఉ. ఈసుచరిత్రమెత్తఱి న ♦ హీనవుభక్తినిశ్రద్ధతోడ సం
తోసముతోడ విన్న విబు ♦ ధుల్మహిలో ధనధాన్యపూర్ణులై
భాసిలియంత్యమందమిత ♦ భవ్యముగా హరిమందిరంబునన్
వాసము సేతు రెల్లపుడు ♦ వారిజనాభు దయారసంబునన్. 72

మంగళ హారతి.

సురట—త్రిశ్ర. 32

ప॥ హారతి శ్రీ రామా ! |జయ| హారతి బలభీమా !॥ హా॥

అ॥ కారుణ్య గుణాభిరామా । నీరధర శ్యామా ! జయ॥ హా॥

మి॥ వారిధి గర్వవిరామా !
సూరకులాంబుధిసోమా !
ధారుణీజా హృత్కామా !
దైవలలామా ! మంగళ॥ హా॥

చరణము.

1. వాలిమదవిఫాలా! ।దశ। వక్త్రిమహాకాలా ! ।సప్త।
తాలద్రుమ నిర్మూలా! । ధన్యగుణాలోలా!॥ హా॥

మి॥ పాలితవానరజాలా ! భవ్యకనకమయ చేలా !
శైలచాపనుతశీలా ! జగన్నాథకవిపాలా !॥ హా॥

గద్యము.

ఇది శ్రీమద్భద్రిగిరి నాధ, సీతా సతీనాథ రఘునాథ కృపా ప్రసాద లబ్ధ
సరసకవితాసనాథ, నందివాడ, జగన్నాధ కవినాథ ప్రణీతమైన
గయోపాఖ్యానంబను హరికథ
సంపూర్ణము.

శ్రీమత్సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమదాది
సకల పరివార సమేత శ్రీరామచంద్ర పరబ్రహ్మార్పణమస్తు.



మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA07B 138
పుస్తకం పేరు	గయోపాఖ్యానము
తారీఖు	25/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	51
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	NO
తయారు చేసినది	Ch-Ramya
పేజీలు విడదీసినది	Ch-Ramya
స్కాన్ చేసినది	Hasini
పరీక్ష చేసినది	pragathi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	Good.